# ట్రాఫిక్ క్లియర్ చేస్తూ...

# సభకు జనాన్ని తరలిస్తూ.



ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్న పుట్ట మధు

- ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని రూరల్, నవంబర్ 7: సాధరణ ఎన్నికల నేపథ్యంలో మంథనిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌తో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్రలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు ఎక్కడిక్కడ ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తు..యాత్రకు తరలివచ్చిన జనంతో ఆప్యాయంగా పలకరిస్తు ముందుకు సాగారు. మంగళవారం మధ్యాహ్నం 2గం.లకు పుట్టమధు తన ఇంటి నుంచి సీఎం కేసీఆర్‌ను సభ స్థలికి తీసుకరావడానికి మంథని మొత్తం జనంతో కిక్కిరియడంతో కాలి నడకనల హెలీ ప్యాడ్‌కు చేరుకున్నారు.ఈ క్రమంలో దారి పొడవున జనం పుట్ట మధును చూసి కేరింతలతో పుట్ట మధు జిదాబాద్.. కేసీఆర్ జిందాబాద్ అంటు నినాదులు చేశారు. ఈ క్రమంలో ఎక్కడ కూడ ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా పెద్దపల్లి డీసీపీతో కలసి ట్రాఫిక్ క్లియర్ చేస్తు జనాన్ని సభ స్థలానికి తరలించారు. ఈ క్రమంలో జనాన్ని ఆప్యాయంగా పలరించి సీఎం సభను విజయవంతం చేయడానికి వచ్చిన అందరికి ధన్యవాదాలు చెప్పుతూ హెలీ ప్యాడ్‌కు చేరుకున్నారు.

## నేడు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు నామినేషన్

మంథని, నవంబర్7: మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ నేడు నామినేషన్ వేయనున్నారు. బుధవారం మధ్నాహం 12 గంటలకు మంథని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి అందించునున్నారు. పుట్ట మధుకర్ తన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి నామినేషన్ వేయనున్నారు.

## బీఆర్ఎస్‌లోకి టీడీపీ జిల్లా అధ్యక్షుడు

- సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిన మాదాడి శ్రీనివాస్‌రెడ్డి
- సీనియర్ కాంగ్రెస్ నేత పిల్లి శేఖర్ సైతం

మంథని, నవంబర్ 7: మంథనిలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పలువురు ముఖ్యనేతలు సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంథనికి చెందిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు మాదాడి శ్రీనివాస్‌రెడ్డి, కమాన్‌పూర్‌కు చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత పిల్లి శేఖర్ గులాబీ పార్టీలోకి చేరారు. వీరికి సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### నేడు జెడ్పీచైర్‌పర్సన్ ఎన్నికల ప్రచారం

శాయంపేట,నవంబర్ 7 : మండలంలోని పలు గ్రామాల్లో వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి శాయంపేట గ్రామంలోని వార్డుల్లో, సాయంత్రం 4 గంటలకు పెద్దకోడెపాక గ్రామంలో ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు.

### ఉపాధ్యాయుడికి సన్మానం

ముత్తారం,నవంబర్ 7: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న భోజనపల్లి లక్ష్మణ్ కుమార్‌కు పాఠశాల తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. లక్ష్మణ్ కుమార్ ఉస్మానియ విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్ట అందుకున్నాడు. వరంగల్ జిల్లా వచన కవితా పరిణామం ఒక పరిశీలన అనే అంశంపై ప్రముఖ సాహితీవేత్త, పూర్వ తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్దారెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేసి తన సిద్ధాంత గ్రంథాన్ని ఉస్మానియ విశ్వ విద్యాలయానికి సమర్పించినందుకు యూనివర్శిటీ విసి ఆచార్య రవీందర్, అడోట్ సిఈఓ శంతను నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముద్దసాని పద్మాదేవి, లింగం శ్రీనివాస్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్

- లక్షకు పైగా తరలివచ్చిన జనం.. బీఆర్ఎస్ అభిమానులు
- లారీలు, వ్యాన్లు, ఆర్టీసీ బస్సులతో కిక్కిరిసిన మంథని



సీఎం సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

మంథని/ మంథని రూరల్/ ముత్తారం/ రామగిరి/కమాన్‌పూర్, నవంబర్ 7: అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయింది. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మంథని నియోజకవర్గంలోని నలుమూలల నంచి లక్షకు పైగా ప్రజలు, బీఆర్ఎస్ అభిమానులు హాజరు కావడంతో పట్టణమంతా జనసంద్రంగా మారడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల్లో నయా జోష్ నింపింది. మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు లారీలు, బస్సులు, వ్యాన్లు, ట్రాక్టర్లతో పాటు ఆటోలు, మినీ వ్యాన్లు, బోలెరో వాహనాలు, టాటాఏసీల వంటి వాహనాల్లో తండోప తండాలు తరలించారు. బీఆర్ఎస్ జెండాలు వాహనాలను పెట్టుకొని జై తెలంగాణ.. జై కేసీఆర్.. జై పుట్ట మధూకర్ అంటూ పెద్ద ఎత్తున్న నినాదాలు చేస్తూ సభకు తరలి వచ్చిన తీరు అందరినీ ఎంతోగానో ఆకర్షింప చేసింది. సభలో ప్రముఖ కళాకారుడు ఏపూరి సోమన్న ప్రజలను ఆలోచింప చేసే విధంగా కళాకారులతో కలిసి ఆటా, పాట కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ప్రజలతో సైతం పాటలు పాడిస్తూ నూతన ఉత్తేజాన్ని నింపారు. కదిలి వచ్చిన జనాలతో మంథని పట్టణంలో గంటల పాటు రాకపోకలు స్థంభించి పోయాయి. అదే విధంగా మంథని మండలం ఆరెంద గ్రామం నుంచి పట్టణ శివారు వరకు గంటల తరబడి వాహనాలు స్థంభించారు. మొత్తంగా మంథనిలో నిర్వహించిన సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నియోజకవర్గంలో నూతన ఉత్తేజం వచ్చింది.

**సభకు తరలిన గులాబీ దండు**

ప్రజా ఆశీర్వాద సభకు రామగిరి మండలం నుంచి గులాబీ దండు తరలివెళ్లింది. బేగంపేట, సెంటినరీకాలనీ, కల్వచర్ల, రత్నాపూర్ తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామస్థులు ప్రత్యేక వాహనాల ద్వారా సీఎం కేసీఆర్ ప్రసంగం వినేందుకు ఆసక్తిగా తరలివెళ్లారు. సెంటినరీ కాలనీ నుంచి టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు, కార్యకర్తలు వెళ్లారు.

# కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు

# పథకాలకు ఉంటుందా?

- ప్రగతి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాల్సిందే..
- సైనికుల్లా పనిచేద్దాం.. ప్రగతికి బాటలు వేద్దాం..
- ఐదు వేల మెజార్టీ ఇస్తే దత్తత తీసుకుంటా..
- మంత్రి సత్యవతిరాథోడ్



గూడూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

గూడూరు, నవంబర్ 7 : అభివృద్ధి చెందుతున్న మానుకోట నియోజకవర్గం ప్రగతి బాటలో సాగాలంటే కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ పిలుపునిచ్చారు. అభివృద్ధి చేసిన నాయకులకే పట్టం గట్టాలన్నారు. గూడూరు మండల కేంద్రంలోని మహేశ్వరీ గార్డెన్‌లో మంగళవారం మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతన 51 బూత్ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథులుగా మంత్రితోపాటు జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పాల్గొన్నారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అంతకుముందు ఇటీవల గుండెపోటుతో చనిపోయిన పొనుగోడు సర్పంచ్ నల మాస వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు మన మానుకోట ఎలా ఉంది..., ఇప్పుడు ఎలా ఉందో ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మెరుగైన పాలన అందిస్తున్నదన్నారు. పక్క రాష్ట్రంలో రూ.4వేల పింఛన్ ఇవ్వని కాంగ్రెస్ తెలంగాణలో ఇస్తామంటే ఎవరూ నమ్మరని అన్నారు. కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకే గ్యారెంటీలేని పథకాలను ప్రచారం చేస్తున్నారని, అసలు వారికి, వారి నాయకత్వానికే గ్యారెంటీలేదని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ రూ.200 పింఛన్ ఇస్తే, ఇప్పుడు బీఆర్ఎస్ రూ.2వేలు ఇస్తున్నదని, మళ్లీ అధికారంలోకి రాగానే రూ.5వేలు ఇస్తామన్నారు. రైతులకు రైతు బీమా, రైతుబంధు, 24గంటల విద్యుత్ ఇస్తున్నది కేవలం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖలు రాస్తున్నారని, వారిని ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. కేంద్రం గ్యాస్ సిలిండర్ ధరను రూ1200లకు పెంచిందని మేము అధికారంలోకి రాగానే 400లకే ఇస్తామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న 93 లక్షలమంది పేదలకు సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మీ పేరిట మహిళలకు నెలకు రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తామన్నారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను బూత్ కమిటీ కన్వీనర్, సభ్యులు ప్రజల్లోకి తీసుకెళ్లి మండలంలో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ తీసుకురావాలన్నారు. 5 వేల మెజార్టీ ఇస్తే మండలాన్ని దత్తత తీసుకుని అన్ని రంగాల్లో తానే స్వయంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పోడు రైతులకు పట్టాలిచ్చి రైతుబంధు, రైతు బీమా అందిస్తున్నట్టు చెప్పారు.

కార్యక్రమంలో రాష్ట్రనాయకులు నూకల నరేశ్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఖాసీం, ముక్కాల లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, బోడ కిషన్, బానోత్ మంగిలాల్, రేగ వెంకటేశ్వర్లు, సంపత్‌రావు, వేణుగోపాల్‌రెడ్డి, నూకల సురేందర్, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.